




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మార్చి 30,2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# కార్యకర్తలను దూరం పెట్టే నేతలు మాకొద్దు



- కష్టపడేవారిని గుర్తించే బాధ్యత లోకేశ్‌దే
- అమరావతి దేవతల రాజధాని.. అది కొందరు రాక్షసులకు ఇష్టం లేదు
- ఇక మూడు ముక్కలాటకు తావులేదు
- ఆర్థికంగా ఇబ్బందులున్నా కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన అందిస్తున్నాం
- చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలి
- ప్రతి ఎన్నికల్లో కూటమి గెలవాలి

అమరావతి,: పార్టీ కోసం పని చేసే వాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకే ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తామని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను దూరం పెట్టే నేతలను తానూ దూరం పెడతానన్నారు. కార్యకర్తలను పట్టించుకోని నేతలు తనకు అవసరం లేదని తేల్చిచెప్పారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలను, నేతలను గుర్తించే బాధ్యత లోకేశ్‌దేనని చెప్పారు. తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. వ్యక్తిగత ప్రవర్తన మొదలుకొని ప్రతి అంశంలో టీడీపీ బ్రాండ్ నిలిపేలా వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో మమేకం కావాలని.. సమస్యలు పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల వల్లే మనం ఇక్కడ ఉన్నామని గుర్తుపెట్టుకోవాలి. పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేలు, మంత్రులైన వాళ్లు దీనిని బాగా అర్థం చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలకు, విధానాలకు క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలి. 2024 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో

మిగతా 2లో



## కన్నవారిని నిర్లక్ష్యం చేసే కొడుకులను బహిష్కరించాలి

### తల్లిదండ్రుల సంరక్షణ బిల్లుకు అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం

- తల్లిదండ్రుల పట్ల భక్తి లేనివారికి భయం కలిగించేందుకే ఈ చట్టం
- ఫిర్యాదులపై చర్యలకు చట్టపరిధిలో ప్రత్యేక యంత్రాంగం
- వృద్ధుల గౌరవ జీవనానికి ఈ చట్టం ఒక మార్గం: మంత్రి అడ్లూరి
- క్రీడల్లో రాణించినా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసా: రేవంత్

2లో



## పొంగులేటి రాజీనామా చేయడం కాదు.. సభకు రాని కేసీఆర్‌తో చేయించండి

- వారి మంత్రివర్గంలో నలుగురూ రావులే
- మా ప్రభుత్వంలో దళితులు, గిరిజనులు
- హరీశ్ తమ్ముడు, బావమరిది బాలానగర్ భూదందాపై హౌస్ కమిటీ వేద్దామా?
- ఎథిక్స్ కమిటీని నియమించి కౌశిక్‌రెడ్డి తీరుపై నిర్ణయం తీసుకోవాలి: సీఎం రేవంత్

# పశ్చిమాసియాకు ఖాళీ ట్యాంకర్లు!

### చమురు, గ్యాస్ కోసం పంపిస్తున్న భారత్

న్యూఢిల్లీ, మార్చి 29: హోర్ముజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ప్రస్తుతం 20 వరకు భారత చమురు, గ్యాస్ నౌకలు సముద్రంలో నిలిచిపోయాయి. మరోపక్క ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య తీవ్ర స్థాయిలో డ్రోన్లు,క్షిపణుల యుద్ధం జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో చమురు, గ్యాస్ రీఫిల్ కోసం భారత్ పశ్చిమాసియాకు




మిగతా 2లో




## కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం

### టీడీపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పార్టీ శ్రేణులందరికీ ఆయన తన అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ఐక్యత అత్యంత కీలకమని, ఈ స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. దివంగత నందమూరి తారక రామారావు 'తెలుగువారి ఆత్మ గౌరవం' అనే నినాదంతో స్థాపించిన తెలుగుదేశం పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక సంచలనం సృష్టించిందని

మిగతా 2లో



## క్రిమినల్స్‌ను గుర్తుంచుకోండి

- నేటి నుంచి యూఎస్ వీసా నిబంధనలు మరింత కఠినం
- అమెరికా నేవీ అధికారుల ఫొటోలు విడుదల

## తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల సమయం



2లో



2లో

## ప్రజలంతా ఐక్యంగా ఉండాలి

- నేటి నుంచి యూఎస్ వీసా నిబంధనలు మరింత కఠినం
- 'మన్‌కీ బాత్'లో ప్రధాని మోదీ

# రైన్ నాలా సమస్యను పరిష్కరించాలని

# ఎంపీ ఈటెల రాజేందర్ కు 7 కాలనీ జేఏసీ వినతి .

**- రైన్ నాలా లో కెమికల్ వాటర్ గానీ డ్రైనేజీ వాటర్ కలవకుండా చర్యలు తీసుకోవాలి -- 7 కాలనీ జేఏసీ అధ్యక్షులు కత్తుల రాంబాబు**

**- 7 కాలనీ ప్రజలకు న్యాయం జరిగేలా పని చేయండి అధికారులకు ఆదేశాలిచ్చిన ఎంపీ ఈటెల రాజేందర్**

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ గారిని 7 కాలనీ జే ఏ సి తరఫున ప్రతినిధులందరూ కలవడం జరిగింది వారికి మన యొక్క రైన్ నాలా సమస్యను కూలంకషంగా వివరించడం జరిగింది. దీనిపై వారు స్పందించి తక్షణ చర్యల కోసశీ హేమంత్ పటేల్ గారికి మరియు ఎస్ సి అశోక్ రెడ్డి గారికి సూచనలు ఇవ్వడం జరిగింది ప్రజలకు మంచి జరిగే పని చేయండి చట్టం ఏ విధంగా చెబుతుందో ఆవిధంగా రైన్ నాలాలో కెమికల్ వాటర్ గానీ డ్రైనేజీ వాటర్ గానీ కలవకూడదని స్పష్టంగా ఉన్నందున దాన్ని అమలు చేయండి ప్రజల కోసం పని చేయండి కుటీల రాజకీయాలు బంద్ చేయండి అని వారికి దిశ నిర్దేశం చేయడం జరిగింది. దీనికి 7 కాలనీ జేఏసీ తరఫున గౌరవ పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది జె ఏ సి కమిటీ సభ్యులుఅధ్యక్షులు కత్తుల



రాంబాబు మరియు సభ్యులు కిషోర్,మధు, వెంకటేష్, ప్రవీణ్, శేఖర్ గౌడ్, రమేష్, సైదులు ,శ్రీనివాస్, పండు, తదితరులు పాల్గొన్నారు

# గీత కార్మికుడు సుర్వి అంజయ్య గౌడ్ మృతి బాధాకరం

**వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గౌడ సంఘం నాయకులు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు సుర్వి అంజయ్య గౌడ్ అకాల మరణానికి చింతిస్తూ గౌడ సంఘం తరఫున 15వేల రూపాయలు అదేవిధంగా గీత పనివారాల సంఘం తరఫున 15వేల రూపాయలు మొత్తం కలిపి 30 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ యొక్కకార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్, గీతాపనివారాల సంఘం అధ్యక్షుడు వీరమల్ల యాదయ్య గౌడ్, కంటమహేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షుడు పాలకుర్ల యాదయ్య గౌడ్(సూర్య) మరియు గౌడ సంఘం నాయకులు మొగుదాల సత్తయ్య గౌడ్, నీళ్ల గాలయ్య గౌడ్, బద్దం యాదయ్య గౌడ్, తండా నరసింహ గౌడ్, తండా వెంకటేష్ గౌడ్, పట్నం వెంకటేష్ గౌడ్, మాధగోని బాలరాజ్ గౌడ్, పల్లె రాములు గౌడ్, బొడిగే యాదయ్య గౌడ్, సుర్వి లింగస్వామి గౌడ్, సుర్వి శ్రీశైలం గౌడ్, తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి వినతి

**రాచకొండ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి -- ఈ ఎల్ వి భాస్కర్**

**పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా -- పటేల్ రమేష్ రెడ్డి**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ని ఇ.ఎల్.వి. భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి, చారిత్రక రాచకొండ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా, రాచకొండను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా రూపుదిద్దేందుకు కేబుల్ వాకింగ్ బ్రిడ్జ్, రోప్‌వే మరియు కేబుల్ కార్, పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులు, అలాగే కోట పైభాగానికి చేరుకునే ప్రత్యేక రవాణా సదుపాయాలు ఏర్పాటు చేయాలంటూ భాస్కర్ గారు విజ్ఞప్తి చేశారు. వినతిని సానుకూలంగా స్వీకరించిన చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాచకొండలో ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు త్వరలోనే ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అభివృద్ధి చర్యలను ప్రారంభించేలా తగిన కార్యాచరణ చేపడతామని హామీ ఇచ్చారు.



# అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కొనే సత్తా భారతదేశానికి ఉంది - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**- మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన శ్రీరాములు అందెల**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 29 : మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ లో గల బడంగ్ పేట్ డివిజన్ లో ఈరోజు బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి కార్యాలయంలో ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 132వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు బిజెపి నాయకులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోదీ మాట్లాడుతూ పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు ఎగిసి పడుతున్నా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ముంచుకొస్తున్న భారత్ ఏ మాత్రం బెదిరిపోదని పేర్కొన్నారు అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కొనే సత్తా భారతదేశానికి ఉందన్నారు. 140 కోట్ల మంది భారతీయులు ఐక్యంగా ఉండాలని స్వార్థ రాజకీయాల కోసం వదంతులను సృష్టిస్తున్న వారిని నమ్మకూడదని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ ప్రభుత్వ అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని కోరారు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న భారతీయులందరికీ అండగా నిలుస్తున్న గల్ఫ్ దేశాలకు కృతజ్ఞతలు తెలిపారు. టి20 వరల్డ్ కప్ విజయం జమ్మూకాశ్మీర్ ట్రోఫీ గెలవడం వంటి క్రీడా విజయాలను కూడా కొనియాడారు. సుస్థిర భవిష్యత్తు కోసం దేశంలోని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నవారు




శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రెటరీ రావుల మల్లేష్ కొంతం మురళిధర్ రెడ్డి దిశా కమిటీ మెంబర్ అంబోజీ శ్రీనివాస్ జగదీశ్వర్ రాజు చిత్రం శ్రీనివాస్ కళ్లెం లక్ష్మారెడ్డి ఏ మహేందర్ బిట్టు దేశపాక జగన్ బంగారు రాహుల్ భరత్ ముదిరాజ్ ఏ శ్రీనివాస్ జి మల్లేష్ మురళీకృష్ణ పవన్ నరేష్ ఆంజనేయులు సతీష్ నంద పాశం శివ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పైడుమడుగు రన్నర్ గా రామాజీపేట

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 29

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో రామాజీపేట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నెల రోజుల నుండి జరుగుతుండగా ఇందులో 40 జట్లు పాల్గొని తుది సమరం పైడిమడుగు టీం, రామాజీపేట టీంకు ఆదివారం రోజు జరగగా తుది పోరులో పైడిమడుగు జట్టు విజేతగా నిలిచి 20వేల రూపాయల ప్రైజ్ మనీ సొంతం చేసుకుంది అలాగే రన్నర్ టీం గా రామాజీపేట జట్టు నిలిచి పదివేల ప్రైజ్ మనీ గెలుచుకోవడం జరిగింది. ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధీర్ రావు పాల్గొనగా రామాజీపేట గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు లు బహుమతి ప్రధానం చేశారు. ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ కు ఆర్గనైజర్లుగా దుగ్యాల చరణ్ రావు, కంటే నవీన్, మారంపల్లి రాజశేఖర్, మొగిలిపేట వంశీ లు వ్యవహరించి టోర్నమెంటు ఆహ్లాద వాతావరణం లో నిర్వహించారు. నిర్వాహకులు రామాజిపేట స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ టోర్నమెంట్లో లో పాల్గొన్న అన్ని జట్లకు అభినందనలు తెలుపుతూ రాబోయే కాలంలో యువకులు క్రీడలలో ఉత్సాహంగా పాల్గొంటూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి ఆలోచనతో ఇట్టి టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇందులో గ్రామ యువకులు, నాయకులు దొంగ భరత్ రెడ్డి, యాచమనేని శ్రీనివాసరావు, ఏనుగంటి రాజు పటేల్, జీవన్ రెడ్డి, సూర విజయ్, సుద్దాల



నరసయ్య అంబాల వంశీధర్ రెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అల్లీపూర్ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 29జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున స్థానిక పద్మశాలి సేవా సంఘ భవనంలో నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వేముల సతీష్, ఉపాధ్యక్షులుగా అనుమల్ల మల్లేశం, సిరిపురపు ఆనందం, ప్రధాన కార్యదర్శిగా మోర శివకుమార్, కోశాధికారిగా ముచ్చేటగా మూడవ సారి పొట్టవత్తిని నాగభూషణం, సంయుక్త కార్యదర్శులుగా బొమ్మ కంటి సురేష్, బొమ్మకంటి రఘు, ప్రచార కార్యదర్శిగా మిట్టపల్లి జగన్ ముఖ్య సలహాదారులుగా మోర గణేశం, వెంకటేశ్వర్లు, నామని లక్ష్మీనరసయ్య, బొమ్మకంటి ధర్మపురి, మిట్టపల్లి దామోదర్ కార్యవర్గ సభ్యులుగా మిట్టపల్లి రాకేష్, బొమ్మకంటి రవికుమార్, అనుమల్ల సతీష్, నామని గణేష్, గుట్ట శ్రీనివాస్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పోతు సత్యనారాయణ, మిట్టపల్లి రాజేందర్, చిలివేరి గంగారం, బొమ్మకంటి రాజు, ఉమేష్, రాజమౌళి, గణేష్ దాసరి రమేష్, దీకొండ సుధాకర్,స్వర్గంసత్యనారాయణ,మిట్టపల్లి గంగాధర్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్లో మీడియా సమావేశం నిర్వహించిన.. సబితా ఇంద్రారెడ్డి




వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 29 : తెలంగాణ భవన్లో మీడియా సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ సబితా ఇంద్రారెడ్డి మమాట్లాడుతూ అసెంబ్లీ జరుగుతున్న తీరు చూస్తుంటే నిజంగా చాలా బాధ అనిపిస్తుంది బయట మేము ఏదైనా మాట్లాడితే అసెంబ్లీకి రండి అంటారు, వస్తే మైక్ ఇవ్వరు క్వశ్చన్ అవర్లో సమాధానం ప్రభుత్వం చెప్పడం లేదు టైంపాస్ కోసం జీరో అవర్ నడిపిస్తున్నారు సాయత్రం కాగానే బిల్లులు పాసు చేసుకొని వెళ్తున్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లకుపైగా అవుతుంది, కేసీఆర్ గురించే మాట్లాడుతున్నారుప్రజలకు అన్ని అర్థమవుతున్నాయి మా నాయకుడు హరీష్ రావు ఇల్లీగల్ మైనింగ్ను బయటపెట్టాడు అనేక అంశాల్లో ప్రభుత్వ అవినీతిని బయటపెట్టాము మా నాయకుడు హరీష్ రావు ఇల్లీగల్ మైనింగ్పై హౌస్ కమిటీ వేసి విచారణ చేయాలని డిమాండ్ చేశారు హరీష్ రావు అడిగితే పెనాల్టీ వేశామని ప్రభుత్వం సమాధానం చెప్తుంది. పెనాల్టీ వేశామని చెప్పినప్పుడు, కంపెనీపై చర్యలు తీసుకోవొచ్చుగా అందుకే మేము హౌస్ కమిటీ వేసి విచారణ చేయాలని డిమాండ్ చేశామ సభలో లేని వ్యక్తుల పేర్లు ప్రస్తావన తేవొద్దు అని రూల్స్ ఉండగా, మా నాయకుడు హరీష్ రావు కుటుంబ సభ్యుల పేర్లు, అలానే మా ఎంపీ పేరు ప్రస్తావన తెచ్చారు ముఖ్యమంత్రి, మంత్రుల వ్యాఖ్యలపై స్పష్టత లేదు ఒకరేమో హౌస్ కమిటీకి అంగీకారం చెప్తారు, మరొకరేమో సీబీ సీఐడీ విచారణ అంటారు సభలో మేము ఎవరనీ అవమానించలేదు. మంత్రులను ప్రశ్నిస్తుంటే కులం తీసుకొని వస్తున్నారులోపాలు ఎత్తి చూపిస్తుంటే తప్పు అని అంటున్నారు, ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై అడగొద్దా, అడిగితే కులం అంటగట్టడం ఏంటి ఇల్లీగల్ మైనింగ్ జరుగుతుంటే మైనింగ్ పర్మిషన్ లేనిప్పుడు పెనాల్టీ ఎందుకు వేశారు అది పక్కన పెట్టి, గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో విచారణ చేయిస్తా అనడం అంటే బ్లాక్మెయిల్ రాజకీయాలు చేస్తున్నారా మూసీపై మేము అడిగితే నన్ను టార్గెట్ చేశారు పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాలేజీలను టార్గెట్ చేస్తారు స్పీకర్ను మేము గౌరవిస్తాం అంతే కానీ దళిత స్పీకర్ అనే భావన మాకు లేదు అనేకసార్లు మంత్రులు మేము మాట్లాడుతుంటే మాపై కామెంట్ చేశారు ఫిరాయింపులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం ఇల్లీగల్ మైనింగ్పై హరీష్ రావు మాట్లాడగానే, హరీష్ రావు కుటుంబ సభ్యుల భూములు విషయాన్ని తెస్తున్నారు రంగారెడ్డి భూములపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కన్నేశాడు, ఇది మేము అడిగితే మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారు ఆమె అన్నారు

## చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా బక్క మల్లయ్య



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 29

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్క మల్లయ్య ను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బక్క మల్లయ్య మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని ఒకసారి వార్డ్ సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ నాకు అవకాశం కల్పించిందని మళ్లీ నాపై నమ్మకంతో నాకు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎన్నికకు సహకరించిన చిన్న కొండూరు గ్రామ సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య, కు ఉపసర్పంచ్ గడ్డం సత్తయ్య కు, మాజీ సర్పంచులకు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులకు వార్డు మెంబర్లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలియజేసుకుంటూ చిన్న కొండూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో చిన్న కొండూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు వచ్చేటట్లు మండల శాఖకు తెలియ జేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్ ప్రతినిధి వార్త మిర్రర్ మార్చి 29తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ మండలం మండలంలోని టిడిపి కార్యాలయంలో 44 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం రోజున ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ ముఖ్య అతిథిగా హాజరైన మండల పార్టీ అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య టిడిపి పార్టీ జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ "తెలుగువారి కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావుకే దక్కుతుంది" అని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, కార్మికులు, రైతుల అభ్యున్నతికోసం పుట్టిన పార్టీ తెలుగుదేశమని కొనియాడారు. అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్,మండల ప్రచార కార్యదర్శి పాశం రఘుపతి, టిఎన్టిసి అధ్యక్షులు బొంగు బాదుషా, మున్సిపల్ ఉపాధ్యక్షులు తలుపునూరి శీను గౌడ్, గోశిక పాండు,చెరుకు అశోక్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల శంకరయ్య,సింగిరెడ్డి సురేందర్ రెడ్డి,నూనె వెంకటేశం,కందగట్ల హరికృష్ణ,సంజీవ సీతయ్య, సిగుళ్ల ఐలయ్య, గుర్రం యాదగిరి,నరసింహ, అంతటి కిష్టయ్య, బుడుగు రామరాజు,తదితరులు పాల్గొన్నారు

# లాభాలకంటే సేవే లక్ష్యం: నైతిక వైద్య సేవల్లో డా. అర్జున్ శ్రీరాంపూర్ ఆదర్శం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చ్ 29....ఆరోగ్య రంగంలో కార్పొరేట్ ప్రభావం, పెరుగుతున్న ఖర్చుల మధ్య డా. అర్జున్ శ్రీరాంపూర్ నైతిక వైద్య సేవలకు ప్రతీకగా నిలుస్తున్నారు. శ్రీ మీనాక్షి ఐ హాస్పిటల్‌లో కార్నియా, క్యాటరాక్ట్, రిఫ్రాక్టివ్ శస్త్రచికిత్స నిపుణుడిగా పనిచేస్తున్న ఆయన, క్లినికల్ నైపుణ్యంతో పాటు నిజాయితీగల వైద్య విధానంతో విశేష గుర్తింపు పొందుతున్నారు. నిజాయితీకి నిదర్శనం రోగి అనుభవంసీనియర్ జర్నలిస్టు డా. జితేందర్ రావు తనుగుల తన అనుభవాన్ని పంచుకుంటూ డా. అర్జున్ శ్రీరాంపూర్ సేవలను ప్రశంసించారు. ఒక ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రిలో తనకు రెండు కళ్లకు వెంటనే క్యాటరాక్ట్ శస్త్రచికిత్స అవసరమని, దాని ఖర్చు సుమారు 2 లక్షలు అవుతుందని సూచించారు. అయితే, రెండో అభిప్రాయం కోసం డా. శ్రీరాంపూర్‌ను సంప్రదించగా, తనకు క్యాటరాక్ట్ సమస్య లేదని నిర్ధారించారు. కేవలం ₹14,000 వ్యయంతో రేటినల్ ఇంజెక్షన్ ద్వారా పూర్తి చూపును తిరిగి పొందినట్లు తెలిపారు. "అనవసర శస్త్రచికిత్సను తప్పించి నా కళ్లను కాపాడిన వైద్యుడు డా. అర్జున్ శ్రీరాంపూర్" అని ఆయన పేర్కొన్నారు.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు డా. శ్రీరాంపూర్ సేవలు దేశ సరిహద్దులను దాటి అంతర్జాతీయ స్థాయికి చేరుకున్నాయి. దక్షిణాఫ్రికాకు చెందిన ఒక రోగికి పదేళ్లుగా ఉన్న చూపు సమస్యను పరిష్కరించి, మళ్లీ స్పష్టంగా చూడగలిగేలా చేశారు. ఆ రోగి ఈ అనుభవాన్ని "కొత్త జీవితం లభించినట్లుగా ఉంది" అని వివరించాడు.విశిష్ట విద్యా ప్రస్థానంఉస్మానియా మెడికల్ కాలేజ్, కాకతీయ మెడికల్ కాలేజ్‌లలో విద్యనభ్యసించిన డా. శ్రీరాంపూర్, ప్రముఖ ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌లో ఉన్నత శిక్షణ పొందారు. ఆయన ముఖ్య పురస్కారాలు:ఎఫ్ఆర్‌సీఎస్ (గ్లాస్గో, యుకే), ఎఫ్‌సీఏఎస్అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆఫ్తాల్మాలజీ "బెస్ట్ ఆఫ్ ది షో" అవార్డుతెలంగాణ ఆఫ్తాల్మిక్ కాన్ఫరెన్స్‌లలో బంగారు పతకాలు50కు పైగా ాఖదీవీజుణ ప్రచురణలు, అంతర్జాతీయ ప్రదర్శనలురోగి కేంద్రిత వైద్య సేవలు శ్రీ మీనాక్షి ఐ హాస్పిటల్‌లో డా. అర్జున్ శ్రీరాంపూర్ "పేషెంట్ ఫస్ట్" సిద్ధాంతంతో సేవలు అందిస్తున్నారు. ఖచ్చితమైన నిర్ధారణ, అనవసర శస్త్రచికిత్సలను నివారించడం, అందుబాటు ధరల్లో చికిత్స అందించడం ఆయన సేవల ప్రధాన లక్షణాలు.చూపు కోల్పోయిన వారికి ఆశగా నిలుస్తూ, వైద్యం అనేది ఇంకా ఒక మహత్తర సేవ అని ఆయన తన సేవల ద్వారా నిరూపిస్తున్నారు.

# ఐఆర్ఎస్ అధికారి ఎం.బలరాం నాయక్ కు ఘన సన్మానం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 29 ...హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం, ప్రెస్ క్లబ్‌లో మాజీ సీఎండి, సింగరేణి కాలరీస్‌గా సేవలందించిన ఐఆర్ఎస్ అధికారి ఎం. బలరాం నాయక్ ను ఘనంగా సన్మానించారు. సింగరేణి ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పౌర సన్మాన కార్యక్రమంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొని ఆయనకు సత్కారం చేశారు.ఈ సందర్భంగా సంఘ జాతీయ అధ్యక్షుడు పి.వి. రమణతో పాటు ఇతర నాయకులు మాట్లాడుతూ, ఎం. బలరాం గారు పేదరికం నుంచి ఎదిగి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ఐఆర్ఎస్ సాధించిన ప్రతిభావంతుడని కొనియాడారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన పేదల అభివృద్ధికి ఆయన అందించిన సహకారం అమూల్యమని, ఆయనను ఒక యుగపురుషుడిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి కాకి మాధవరావు అధ్యక్షత వహించగా, మాజీ మంత్రివర్యులు డి. రవీంద్ర నాయక్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాము నాయక్, బి. సంజీవ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు వెలుగు నాగార్జున (తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), జి. రమేష్ (జాతీయ ఉపాధ్యక్షులు), బి. రాజయ్య నాయక్ (జాతీయ ఎగ్జిక్యూటివ్), సతీష్ రాథోడ్ (హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు), బొజ్జగాని నాగార్జున (జాతీయ కోఆర్డినేటర్), ఎం. రాధా (జాతీయ ఎగ్జిక్యూటివ్), బి.బి. సింగ్, సూర్య నాయక్, కంపా శ్రీశైలం (రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు), పీక్లా నాయక్, కూతాడి తిరుపతి (కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు అందరూ కలిసి ఎం. బలరాం ను ఘనంగా సన్మానించారు.

# హిందూ సమ్మేళనం గోపూజ సంరక్షణ కార్యక్రమంనకు ఆహ్వానం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 29జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజిపేట్ గ్రామంలో మంగళవారం రోజున హిందూ సమ్మేళనం వారి ఆధ్వర్యంలో ఆద్యాత్మిక మహోత్సవం, గోపుజా సంరక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమం గ్రామంలో ఉన్న శ్రీ రామాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు గ్రామంలోని పుర వీధుల గుండ డీజే ద్వార బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం భూపతి పూర్, కొత్తపేట, మూట పెల్లి, ఒడ్డెర కాలని గ్రామాల్లో హనుమాన్ దీక్ష స్వాముల ను ఆయా గ్రామాల ప్రజల ను ఆహ్వానించి కార్యక్రమంలో అందరూ పాలు పంచుకొవలన్నారు. కార్యక్రమంలో మొదట గా సామూహిక భజన కార్యక్రమాలు తరువాత హాజరైన భక్తుల చే గోపూజ కార్యక్రమం సంరక్షణ తదుపరి శ్రీ హనుమాన్ చాలీచా పారాయణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా అనుగ్రహ భాషణము శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామి శ్రీ సత్యానంద ఆశ్రమం, ముఖ్య వక్త శ్రీ గోల్కొండ నాగరాజు ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవహ జగిత్యాల హాజరవుతారని కావున రామాజీపేట్, వివిద గ్రామాల్లో ని ప్రజలు హనుమాన్ దీక్ష స్వాములు హిందు బంధువులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మహిళలు మంగహారతులతో రావాలని, మంగళవారం గ్రామ ప్రజలు, భక్తులు అందరు వాకిట్లో అలుకు చల్లుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షుడు అయిలేని రాజారెడ్డి ప్రధాన కార్యదర్శి జక్కుల గోనె గుర్రు మల్లారెడ్డి కోశాధికారి దుగియల రామపతిరావు ఖండ కార్యవహ వేల్పుల స్వామి యాదవ్, అంబల్ల శివ, హనుమాన్ దీక్ష గురు స్వాములు ఇద్దశీ తిరుపతి రెడ్డి, పల్లి కొండ రవి కిరణ్ భంటు, అనుమల్ల సత్యనారాయణ, నవీన్, కుందురి రేవంత్, కమలాకర్, గుజ్జుల కిరణ్ రెడ్డి, ప్రవీణ్, నాగరాజు రాజేందర్, గణేష్, శేఖర్, నారాయణ పాల్గొన్నారు.

# డాక్టర్ ఏ ఎస్ రావు ఆశయ సాధనకు కృషి చేయాలి

## - గద్దర్ అవార్డు అభినందన సభ



కాప్రా, వార్త మిర్రర్, మార్చ్ 29 : మహా మనిషి డాక్టర్ ఏఎస్ రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ ఏఎస్ రావు నగర్ హౌసింగ్ సొసైటీ పర్సనల్ ఇన్చార్జ్ కే. ఈశ్వరయ్య, దాశరధి థియేటర్ అధ్యక్షులు ఎస్. వినయ్ కుమార్ పేర్కొన్నారు. మహా మనిషి డాక్టర్ ఏఎస్ రావు డాక్యుమెంటరీ ఫిలిం కు గద్దర్ అవార్డు వచ్చిన సందర్భంగా శనివారం రాత్రి ఏఎస్ రావు నగర్ లోని డాక్టర్ హోమీ జే బాబా కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన అభినందన సభకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. డాక్టర్ ఏఎస్ రావు ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. మహా మనిషి డాక్టర్ ఏఎస్ రావు గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలనే లక్ష్యంతో ఆయన నిజ జీవితాన్ని డాక్యుమెంటరీగా సినిమాను చిత్రీకరించినట్లు పేర్కొన్నారు. డాక్టర్ ఏఎస్ రావు డాక్యుమెంటరీ ఫిలిం కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దర్ అవార్డు అందుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈసీఐఎల్ సంస్థను స్థాపించి ఎలక్ట్రానిక్స్ రంగంలో దేశానికి విశిష్ట సేవలు అందించిన మహానుభావుడు డాక్టర్ ఏఎస్ రావు అని కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాట్లాడుతూ... డాక్టర్ ఏఎస్ రావు హైదరాబాద్ నగరంలో ఈసీఐఎల్ సంస్థను స్థాపించి వేల కుటుంబాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. డాక్టర్ ఏఎస్ రావు ఎంతో గొప్ప స్థానంలో ఉన్నప్పటికీ సాధారణ జీవితాన్ని గడుపుతూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో వేల మంది యువ ఇంజనీర్లను దేశానికి అందించిన గొప్ప మేధావి ఏఎస్ రావు అని కొనియాడారు. ఈ సందర్భంగా మహా మనిషి డాక్టర్ ఏఎస్ రావు చిత్రాన్ని ప్రదర్శించారు. అనంతరం మహా మనిషి డాక్టర్ ఏఎస్ రావు డాక్యుమెంటరీ ఫిల్మ్ లో నటించిన కళాకారులకు, చిత్ర యూనిట్ సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి జ్ఞాపికలతో అభినందించారు. జి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాశరధి థియేటర్ ఉపాధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు పి.బి చారి, ఈసీఐఎల్ మాజీ ఉద్యోగి డాక్టర్ ఏఎస్ రావు సన్నిహితులు వికె ప్రేమ్ చంద్, డాక్టర్ ఏఎస్ రావు డాక్యుమెంటరీ ఫిలిం డైరెక్టర్ యు రఘురామచంద్ర, ఫిలిం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బి డి ఎల్ సత్యనారాయణ, డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక దాశరధి థియేటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఏ ఎస్ రావు నగర్ లో ఘనంగా టిటిడిపి ఆవిర్భావ దినోత్సవం

కాప్రా, వార్త మిర్రర్,మార్చి 29 : తెలుగు దేశం పార్టీ 44 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజక వర్గం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జమ్మిగడ్డ యన్ టి ఆర్ సర్కిల్ దగ్గర స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి బి జె ఆర్ కాలనీ ,సౌత్ కమలానగర్ మెయిన్ రోడ్డు, సౌత్ కమలానగర్ రౌండ్ బిల్డింగ్ ఎదురుగా పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గడ్డమిధి రాములు యాదవ్,తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు, టి యన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ శివానంద్, డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ ఉపాధ్యక్షుడు మొవ్వ శ్రీనివాస కుమార్, మదమంచి బుచ్చయ్య చౌదరి,,సీనియర్ నేతలు బింగి బిక్షపతి గౌడ్,కొమ్ము ఉపేందర్, గోబేరు రమేష్, పోట్ల సతీష్ కుమార్, ఉన్నం నవీన్ చౌదరీ, వడ్లమూడి శ్రీనివాస్, బొప్పన శ్రీనివాస్, వెంకట్ నాయుడు, వెంకటేష్,హరికృష్ణ దుర్గేష్, మోహిత్, కేతన్, రవి తదితరులు పాల్గొన్నారు.



## అడ్డగుట్టలో ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 29...తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరిధిలోని అడ్డగుట్ట సి–సెక్షన్, తుకారాంగేట్ కూడలిలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి అడ్డగుట్ట డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ పార్టీ జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ, "తెలుగువారి కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావుకే దక్కుతుంది" అని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, కార్మికులు, రైతుల అభ్యున్నతికోసం పుట్టిన పార్టీ తెలుగుదేశమని కొనియాడారు. అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చందర్ ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి, విజయ్ కుమార్, నరసింహ, నగేష్, బాలరాజ్, గణేష్, భూషణం, విజయ్ కుమార్, జగదీష్, వెంకటస్వామి, పిట్ల శంకర్ ముదిరాజ్, చిరంజీవి రాజు, శేషిరేఖ, చంద్రమోహన్, మురళీకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 29

జగిత్యాల జిల్లా రాయికల్ అంగడి బజార్లో వేసవి కాలం దృశ్య ప్రయాణికులకు ఎండ తీవ్రత లేకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో షెడ్ నెట్ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ప్రయాణికుల దాహార్తి కోసం చలివేంద్రాన్ని ప్రారంభించారు.



## ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 29

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ లోని తెలుగుదేశం పార్టీ జెండా వద్ద ఆదివారం టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టిడిపి కార్యకర్తలు,అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఎగరవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ సోమనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అని, "సమాజమే దేవాలయం----ప్రజలే దేవుళ్ళు అని "నినదించిన విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు స్ఫూర్తితో తరతరాల తెలుగువారి ఆకాంక్షలకు ప్రతిరూపమన్నారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం అంటే తెలుగువారి ఇంటి పండగ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోర గణేష్,మహమ్మద్ సాయాబు హుస్సేన్, బొల్లారపు రాజేశం, కల్లెడ రాజరెడ్డి, ఎండి మునీర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏకాదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 29

ఆదివారం భానువాసరే చైత్ర మాసం శుక్ల పక్షం ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవానునికు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజంగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, వేముల రాజేష్, ఎలిమిల్ల సత్యనారాయణ, తిరుపతి, నాగేశ్వర్, అందె శ్రీనివాస్ –మాధవి, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## వరద నీటి కాలువలో కలిసే డ్రైనేజీ, కెమికల్ వాటర్ సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎంపీ ఈటెల రాజేందర్

### - మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి సమస్యను వివరించిన ఏడు కాలనీల సంక్షేమ సంఘాల జాక్ ప్రతినిధులు

ఎల్బీనగర్ 29 మార్చిఎల్బీనగర్ నియోజకవర్గం మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని ఏడు కాలనీలకు సంబంధించిన వరద కాలువ సమస్య గత కొన్ని రోజులుగా కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తుంది. ఇట్టి సమస్య పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా ఏడు కాలనీల సంక్షేమ సంఘాలకు చెందిన ప్రతినిధులు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి వరద కాలువ సమస్య పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు కత్తుల రాంబాబు ఆధ్వర్యంలోమల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని కలసి తమ సమస్యను వివరించారు. ఇట్టి సమస్యపై గత కొన్ని రోజులుగా ఏడు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యను ఎంపీ ఈటల రాజేందర్ కు జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు క్షుణ్ణంగా వివరించారు. ఇట్టి సమస్యపై తీవ్రంగా స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ జోనల్ కమిషనర్ హేమంత్ పటిల్, ఎస్సీ అశోక్ రెడ్డి ల కి ఫోన్ చేసి వెంటనే సమస్య పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరద కాలువ లో మురుగునీరు కెమికల్ వాటరు కలవకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మానవతా దృక్పథంతో సంబంధిత అధికారులు పరిష్కారం చేయాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు ఎంపీ ఈటల రాజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసిన వారిలో జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు కత్తుల రాంబాబు, సభ్యులు కిషోర్, మధు, వెంకటేష్, ప్రవీణ్, శేఖర్ గౌడ్, రమేష్, సైదులు, శ్రీనివాస్, పండు తదితరులు ఉన్నారు.



# మహిషాసురుడి కథ కరావళి

కన్నడ హీరో ప్రజ్వల్ దేవరాజ్ నటించిన తాజా చిత్రం 'కరావళి'. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో గురుదత్త గనిన తెరకెక్కించారు. త్వరలో విడుదలకానుంది. సోమవారం ఫస్ట్‌లుక్ ప్రోమోను విడుదల చేశారు. ఓ వైపు గేదె ప్రసవం, మరోవైపు హీరో జననం..ఈ రెండింటికి ఏదో సంబంధం ఉన్నట్లు చూపించడం..చివరకు హీరో మహిషాసురుడిగా మారినట్లు చూపించడం ఉత్కంఠను పంచింది. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'కరావళి అనే గ్రామంలో జరిగే కథ ఇది. మన భాష, సంస్కృతి మూలాల్లోంచి కథను తీసుకున్నాం. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతాయి. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: అభిమన్యు సదానందన్, సంగీతం: సచిన్ బస్రూర్.

# గేమ్‌ఛేంజర్ వచ్చేది అప్పుడే?



రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' విషయంలో కొత్త అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ఎప్పుడు విడుదల అవుతుందా? అని ఆశగా ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది నిజంగా చల్లని వార్తే. వచ్చే ఏడాది సమ్మర్‌లోపు ఈ చిత్రం షూటింగ్‌ను ముగించనున్నట్టు సమాచారం. దాదాపు 90శాతం ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. ఇదిలావుంటే.. శంకర్ దర్శకత్వంలోనే కమల్‌హాసన్ నటిస్తున్న 'భారతీయుడు 2' కూడా పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్‌లో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. దీన్నిబట్టి ఒక రెండునెలలు అటుఇటుగా రెండు సినిమాలూ విడుదలయ్యే అవకాశం ఉందని సినీవర్గాల సమాచారం. ఇక రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' సినిమా విషయానికొస్తే, సమకాలీన రాజకీయాలను ప్రశ్నిస్తూ, వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ శంకర్ తెరకెక్కిస్తున్న విప్లవాత్మక చిత్రంగా 'గేమ్‌ఛేంజర్'ని చెప్పొచ్చు. ఇందులో రామ్‌చరణ్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. కైరా అద్వానీ, అంజలీ కథానాయికలు. ఇంకా శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



# పద్దెనిమిదేళ్ల విరామం తర్వాత

త్రిష అందంగా ఉంటుంది. తెరపై ఆమె యాటిట్యూడ్ మళ్లీ మళ్లీ చూడాలనిపించేలా ఉంటుంది. ఆ నవ్వు విప్పారిన పొద్దుతిరుగుడుపువ్వులా ఉంటుంది. మొన్నామధ్య వచ్చిన మణిరత్నం 'పొన్నియన్ సెల్వన్'లో చాలామంది హీరోయిన్లున్నా, అందంలో అందరికంటే ఒకమార్కు ఎక్కువ త్రిషకే పడిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అందుకే.. నేటికీ పెద్దపెద్ద సినిమాలు ఈ అందాన్నే వరిస్తున్నాయి. ఇటీవలే తమిళ విజయ్‌కి జోడీగా ఆమె నటించిన 'లియో' సినిమా విడుదలై మంచి వసూళ్లే రాబట్టింది. త్వరలో మరో భారీ సినిమాలో నటించనుంది త్రిష. అది కూడా తెలుగు సినిమా. అందునా మెగాస్టార్ సినిమా. అవును.. చిరంజీవి హీరోగా మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో త్రిష ప్రధాన కథానాయికగా ఎంపికైంది. అనుష్క, నయనతార, ఐశ్వర్యరాయ్ ఇలా చాలామంది హీరోయిన్ల పేర్లు ఈ పాత్ర విషయంలో వినిపించాయి. చివరకు త్రిష ఖరారైంది. 18ఏళ్ల క్రితం చిరంజీవితో 'స్టాలిన్' సినిమాలో నటించింది త్రిష. మళ్లీ ఇన్నాళ్లకు మెగాస్టార్‌తో జతకట్టనుంది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.



# బాలీవుడ్‌లో సత్తా చూపిస్తా

అగ్ర కథానాయిక కీర్తి సురేష్ ఏ పాత్రలోనైనా చక్కగా ఒదిగిపోతుంది. వాణిజ్య చిత్రాలతో పాటు మహిళా ప్రధాన కథాంశాల్లో కూడా తనదైన నటనతో మెప్పిస్తుంది. ఈ ఏడాది విడుదలైన 'దసరా' చిత్రంలో వెన్నెలగా అద్భుతాభినయంతో మెప్పించింది. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తూ నటిస్తున్న వెబ్ సిరీస్ 'అక్క'. పీరియాడిక్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కనున్న ఈ సిరీస్‌ను బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ధర్మరాజ్ శెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సిరీస్‌లో రాధికా ఆప్టేతో కలిసి నటించనుంది కీర్తి సురేష్. త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం ఈ సిరీస్ తాలూకు రిహార్సల్స్ ముంబయిలో జరుగుతున్నాయి. సోమవారం ముంబయిలో అడుగుపెట్టిన కీర్తి సురేష్ తన తొలి బాలీవుడ్ వెబ్ సిరీస్ గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పింది. బాలీవుడ్‌లో తన ప్రయాణం ఈ సిరీస్‌తో మొదలుకావడం ఆనందంగా ఉందని, తాను పోషించిన పాత్ర కూడా పూర్తి కొత్తదనంతో ఉంటుందని కీర్తి సురేష్ పేర్కొంది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. కీర్తి సురేష్ ప్రస్తుతం తమిళంలో సైరన్, రఘుతాథ, రివాల్వర్ రాణి, కన్నివేడి వంటి చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# వైమానిక వీరుని కథ

వైమానిక వీరుల పరాక్రమాలను, విధి నిర్వహణలో వారు ఎదుర్కొన్న సవాళ్లను ఆవిష్కరిస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తున్న ఈ చిత్రానికి శక్తిప్రతాప్ సింగ్ దర్శకుడు. మానుషి చిల్లార్ కథానాయిక. సందీప్ ముద్దా నిర్మాత. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 16న విడుదల చేయబోతున్నారు. త్వరలో టీజర్ రిలీజ్ కానుంది. దర్శకుడు మాట్లాడుతూ ' ఈ సినిమాలో వరుణ్‌తేజ్ ఎయిర్ పైలట్‌గా కనిపిస్తాడు. రాడార్ ఆఫీసర్ పాత్రలో కథానాయిక మానుషి చిల్లార్ నటిస్తున్నది. ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో వస్తున్న తొలి తెలుగు చిత్రమిది. దేశం ఎదుర్కొన్న అతిపెద్ద వైమానిక దాడుల నేపథ్యంలో యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమాను తెరకెక్కించాం. దేశభక్తి ప్రధానంగా ఆకట్టుకుంటుంది. 'మేజర్' వంటి విజయం తర్వాత సోనీ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం తప్పకుండా ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుందనే నమ్మకం ఉంది' అని చిత్రబృందం పేర్కొంది.

